www.aksharadarbar.com
సోమవారం 03, జూన్ 2024

అక్షర దర్బార్
voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :102 | పేజీలు : 04 | వెల : 05

నది ఒడ్డును తవ్వేస్తున్నారు..

ఇసుక క్వారీ గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు పలువురిని నివ్వెరపరుస్తోంది. మండలంలోని మద్దులపల్లి పలుగుల క్వారీలో నది ఒడ్డును తవ్వి నదిలో రోడ్లు వేయటం చర్చనీయాంశంగా మారింది. వర్షాకాలంలో నది ఉప్పొంగిన సమయంలో గ్రామాల్లోకి నీరుచొచ్చుకురావడం ఖాయమని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నది ఒడ్డుని తవ్వి రోడ్లకు ఉపయోగించడం పట్ల ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది. – అక్షర దర్బార్, మహాదేవపూర్

03

అయితే ఓకే లేకుంటే నో

- ప్లాట్లు, ఇండ్ల రిజిస్ట్రేషన్లలో అంతులేని అక్రమాలు
- సర్వే నెంబర్ లేదని, అనుమతి పత్రాలు లేవని సాకులు
- గ్రామ కంఠం పరిధిలో ఉందంటూ నిరాకరణ
- కేసు, వివాదంలో ఉందని కొర్రీలు
- డీల్ కుదరగానే అన్నీ చూసుకుంటామని రిజిస్ట్రేషన్లు
- ముడుపులు ఫిక్స్ చేసి గుంజటమే లక్ష్యంగా దందా
- పరకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో పుట్టను తలపిస్తున్న అక్రమాలు

02

అందిన కాడికి గుంజడమే లక్ష్యంగా తయారైంది పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిస్థితి. ఇక్కడ అక్రమాలు పుట్టను తలపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు పాతరేసిన ఈ కార్యాలయంలో కొందరు తమ దారి.. రహదారి అనే రీతిలో ముందుకు సాగుతున్నారు. బాస్ సూచనల మేరకు ఆడిందే ఆట.. పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. అడిగినవి సమర్పించుకుంటే కాదేది రిజిస్ట్రేషన్ కు అడ్డు అన్న తరహాలో ఇక్కడ ప్రతీ పని జరిగిపోతుంది. ముడుపులు ముడితే ఓకే... లేదంటే నో అనే మాట సాధారణమైంది. ఇండ్ల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలకు రిజిస్ట్రేషన్ జరిగే ఇంటి స్థలానికి సర్వే నెంబరు, ఆ ఇల్లుకు నిర్మాణ అనుమతి పత్రం ఉండాలని, సదరు ఇల్లు గ్రామ కంఠం పరిధిలో, కోర్టు కేసు, ఇతర వివాదాల్లో గాని ఉంటే రిజిస్ట్రేషన్ చేయబడదనే సమాధానమే ముందుగా ఈ ఆఫీసులో ఎదురవుతుంది. అయితే గ్రామాలు, పట్టణాల్లో గాని కొన్ని దశాబ్దాల క్రితం వెలిసిన ఇండ్లకు గ్రామపంచాయతీ, మునిసిపాలిటీ నుంచి గాని నిర్మాణ అనుమతి (పర్మిషన్) పత్రాలు లేవు. ఎందుకంటే అప్పట్లో కచ్చితంగా అనుమతి పత్రాలు పొందిన తర్వాతే ఇండ్లు నిర్మించుకోవాలనే పరిస్థితి లేదు. తమకు ఉన్న ఇంటి స్థలంలో జనం ఇండ్లు నిర్మించుకున్నారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన ఆ ఇండ్లను ఇంటి నెంబర్ల ఆధారంగా వారసులు, కొనుగోలుదారులు సేల్, పార్టీషన్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వస్తున్నారు. తీరా గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ నుంచి గాని నిర్మాణ అనుమతి పత్రం లేకపోతే ఇంటి నెంబర్ ఆధారంగా ఇల్లు రిజిస్ట్రేషన్ కాదని ఈ ఆఫీస్ నుంచి సమాధానం వస్తుంది. దీంతో ఇన్నాళ్లు ఈ ఆఫీస్ లో అన్నీ తానై వ్యవహరించిన ఆజేయుడిని సంప్రదించారు. ఎలాగైనా తమకు పని చేసి పెట్టాలని చెప్పారు. ఇంకేముంది డీల్ కుదరగానే అనుమతి పత్రం విషయం తాము చూసుకుంటామని ఒక్కో ఇంటి లెక్కన ఫిక్స్ డ్ ముడుపులను పుచ్చుకొని సైలెంట్ గా ఇళ్ల రిజిస్ట్రేషన్లు కానిచ్చేశారు. మొత్తానికి ఈ కార్యాలయంలో అక్రమాలకు అంతు లేకుండా బాధితులు గగ్గోలు పెడుతుండటం సర్వత్రా చర్చనీయాంశమైంది. - అక్షర దర్బార్, నిఘా విభాగం

కొనసాగుతున్న మేడిగడ్డ బ్యారేజీ పనులు

04

ప్రతిష్టాత్మకమైన మేడిగడ్డ ప్రాజెక్టు చురుగ్గా కొనసాగుతున్నాయి. బ్యారేజీలో కుంగిన 7వ బ్లాక్ లోని 12, 13 పిల్లర్ల మధ్య గ్రౌండ్ టెస్ట్ కోసం ఫీడ్లను దించి మట్టిని ల్యాబ్ కు పంపించనున్నారు. 15, 16వ పిల్లర్ల మధ్య డౌన్ స్ట్రీమ్ లో షీట్ ఫైల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. 18వ పిల్లర్ వద్ద కెమికల్ గౌంటింగ్ పనులు ప్రారంభించారు. వర్షాలు పడి నదిలో వరద కొనసాగితే పనులు చేయటం ఇబ్బందికరంగా మారుతుందని ఇం/rనీరింగ్ అధికారులు పనుల్లో కొంత వేగాన్ని పెంచారు. - అక్షర దర్బార్, మహాదేవపూర్

కేసముద్రంలో మట్టి దందాకు అడ్డుకట్టేది?!

- సహకరిస్తున్న అధికార పార్టీ నాయకులెవరూ?
- అరకొర పర్మిషన్లతో అడ్డగోలు తవ్వకాలు..?
- రాత్రీపగలు తేడా లేకుండా రవాణా
- ప్రేక్షక పాత్రలో పలు శాఖల అధికారులు...?

04

పోటాపోటీ నియోజకవర్గాలపై స్పెషల్ ఫోకస్

కౌంటింగ్ పై కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

03

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

అయితే ఓకే.. లేకుంటే నో..!

- ప్లాట్లు, ఇండ్ల రిజిస్ట్రేషన్లలో అంతులేని అక్రమాలు
- సర్వే నెంబర్ లేదని, అనుమతి పత్రాలు లేవని సాకులు
- గ్రామకంఠం పరిధిలో ఉందంటూ నిరాకరణ
- కేసు, వివాదంలో ఉందని కొర్రీలు
- డీల్ కుదరగానే అన్నీ చూసుకుంటామని రిజిస్ట్రేషన్లు
- ముడుపులు ఫిక్స్ చేసి గుంజటమే లక్ష్యంగా దందా
- పరకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో పుట్టను తలపిస్తున్న అక్రమాలు

అక్షర దర్బార్, నిఘా విభాగం:

అందిన కాడికి గుంజడమే లక్ష్యంగా తయారైంది పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిస్థితి. ఇక్కడ అక్రమాలు పుట్టను తలపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు పాతరేసిన ఈ కార్యాలయంలో కొందరు తమ దారి.. రహదారి అనే రీతిలో ముందుకు సాగుతున్నారు. బాస్ సూచనల మేరకు ఆడిందే ఆట.. పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. అడిగినవి సమర్పించుకుంటే కాదేది రిజిస్ట్రేషన్ కు అడ్డు అన్న తరహాలో ఇక్కడ ప్రతీ పని జరిగిపోతుంది. ముడుపులు ముడితే ఓకే... లేదంటే నో అనే మాట సాధారణమైంది. ఇండ్ల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలకు రిజిస్ట్రేషన్ జరిగే ఇంటి స్థలానికి సర్వే నెంబరు, ఆ ఇల్లుకు నిర్మాణ అనుమతి పత్రం ఉండాలని, సదరు ఇల్లు గ్రామ కంఠం పరిధిలో, కోర్టు కేసు, ఇతర వివాదాల్లో గాని ఉంటే రిజిస్ట్రేషన్ చేయబడదనే సమాధానమే ముందుగా ఈ ఆఫీసులో ఎదురవుతుంది. అయితే గ్రామాలు, పట్టణాల్లో గాని కొన్ని దశాబ్దాల క్రితం వెలిసిన ఇండ్లకు గ్రామపంచాయతీ, మునిసిపాలిటీ నుంచి గాని నిర్మాణ అనుమతి (పర్మిషన్) పత్రాలు లేవు. ఎందుకంటే అప్పట్లో కచ్చితంగా అనుమతి పత్రాలు పొందిన తర్వాతే ఇండ్లు నిర్మించుకోవాలనే పరిస్థితి లేదు. తమకు ఉన్న ఇంటి స్థలంలో జనం ఇండ్లు నిర్మించుకున్నారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన ఆ ఇండ్లను ఇంటి నెంబర్ల ఆధారంగా వారసులు, కొనుగోలుదారులు సేల్, పార్టీషన్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వస్తున్నారు. తీరా గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ నుంచి గాని నిర్మాణ అనుమతి పత్రం లేకపోతే ఇంటి

నెంబర్ ఆధారంగా ఇల్లు రిజిస్ట్రేషన్ కాదని ఈ ఆఫీస్ నుంచి సమాధానం వస్తుంది. దీంతో ఇన్నాళ్లు ఈ ఆఫీస్ లో అన్నీ తానై వ్యవహరించిన ఆజేయుడిని సంప్రదించారు. ఎలాగైనా తమకు పని చేసి పెట్టాలని చెప్పారు. ఇంకేముంది డీల్ కుదరగానే అనుమతి పత్రం విషయం తాము చూసుకుంటామని ఒక్కో ఇంటి లెక్కన ఫిక్స్ డ్ ముడుపులను పుచ్చుకొని సైలెంట్ గా ఇళ్ల రిజిస్ట్రేషన్లు కానిచ్చేశారు. సర్వే నెంబర్ లేకపోయినా, కేసు, వివాదం ఉన్నా ఇదే పరిస్థితి. గ్రామకంఠం పరిధిలో గల ఇండ్లకు సర్వే నెంబరు ఉండదు. అలాగే కోర్టు కేసు ఇతర వివాదాల్లో ఉన్న ఇండ్ల రిజిస్ట్రేషన్లు కూడా ఇక్కడ ముడుపులు చెల్లించుకుంటే ఎలాంటి ఆటంకం లేకుండా సజావుగా సాగుతున్న పరిస్థితి నెలకొంది. చివరకు ఓ సర్వే నెంబరుపై కేసు, వివాదం గాని ఉంటే ఆ సర్వే నెంబరులోని బై నెంబరు గల ప్లాటు, ఇండ్ల రిజిస్ట్రేషన్ చేయడానికి కూడా కొర్రీలు పెట్టి వసూళ్లకు పాల్పడుతున్న ఉదంతాలూ లేకపోలేదు. ఇక అడిగిన మేరకు ముడుపులు ముట్ట ముట్టజెప్పని వ్యక్తుల ఇల్లు, స్థలాల రిజిస్ట్రేషన్లు గాని కొర్రీల పేరుతో జరగడం లేదు. విశేషమేమిటంటే ఈ కార్యాలయంలో నాలా కన్వర్షన్ కానీ వ్యవసాయ భూములను సైతం పాత డాక్యుమెంట్ల ఆధారంగా ప్లాట్లుగా రిజిస్ట్రేషన్ చేస్తున్న వైనం ఇక్కడ కొనసాగుతుంది. మొత్తానికి ఈ కార్యాలయంలో అక్రమాలకు అంతు లేకుండా బాధితులు గగ్గోలు పెడుతుండటం సర్వత్రా చర్చనీయాంశమైంది.

మచ్చుకు కొన్ని ఉదాహరణలు..

★ పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రామ కంఠం పరిధిలో కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించిన ఇండ్లలో చాలా ఇండ్లు శిథిలావస్థకు చేరాయి. తల్లిదండ్రులు చనిపోయిన వారసులు కొందరు శిథిలావస్థలో ఉన్న తమ ఇండ్లను పంచుకొని ఇంటి నెంబర్ ఆధారంగా పార్టీషన్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ కోసం పరకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ను ఆశ్రయిస్తున్నారు. వీరితో పాటు ఇదే గ్రామ కంఠం పరిధిలో ఉన్న ఇండ్లను అమ్మిన వ్యక్తులు కొందరూ ఇంటి నెంబర్ ఆధారంగా సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కోసం ఇక్కడికి వస్తున్నారు. ఇదే అదనుగా ఈ ఆఫీసులో వసూళ్ల పర్వం కొనసాగుతుంది. కొద్ది నెలల క్రితం గ్రామ కంఠం పరిధిలోని ఓ ఇంటి యజమని ఇంటి నెంబర్ ఆధారంగా సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కోసం ఈ కార్యాలయాన్ని సంప్రదించగా సర్వేనెంబర్ లేకుంటే రిజిస్ట్రేషన్ చేయలేమని సమాధానం ఎదురైంది. దీంతో ఇక్కడ అమలవుతున్న పద్ధతి ప్రకారం సర్వే నంబర్ లేనందుకు రూ.30 వేలు సమర్పించుకోవడంతో ఆయన ఇంటి రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. ఇదే గ్రామకంఠం పరిధికి చెందిన ఓ కుటుంబానికి పార్టీషన్ డీడ్ రిజిస్ట్రేషన్ విషయంలోనూ ఇదే జరిగింది. ఇలా ఒకటి కాదు రెండు కాదు చాలా ఇండ్ల రిజిస్ట్రేషన్ రిజిస్ట్రేషన్లలో ఇదే జరిగినట్లు తెలిసింది.

– పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ఓ మెయిన్ రోడ్డులో ఒక కుటుంబ యజమాని గతంలో నాలుగు పోర్షన్లతో ఇల్లు నిర్మించారు. దీనికి ఇంటికి నెంబర్ కూడా ఉంది. ఆ తర్వాత దీని వెనకాల కొత్తగా మరో నాలుగు పోర్షన్లు సదర్ యజమాని నిర్మించారు. వీటిని తన నలుగురు కొడుకుల పేర రిజిస్ట్రేషన్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదించగా అనుమతి పత్రం, ఇతర డాక్యుమెంట్ల వంటి కొర్రీలు ఎదురయ్యాయి. చివరకు ఒక్కో పోర్షన్ కు రూ.70 వేల చొప్పున ముడుపులు సమర్పించడంతో నలుగురి పేర నాలుగు పోర్షన్ల రిజిస్ట్రేషన్ సాఫీగా జరిగిపోయింది.

– ఇదే పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఓ స్థలంపై వివాదం నెలకొంది. ఈ విషయం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నోటీస్కలోనూ ఉంది. దీంతో మొదట ఈ స్థలం సేల్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయడానికి ఇక్కడ అనుమతి లభించలేదు. దీంతో కొందరు రంగంలోకి దిగి డీల్ మాట్లాడారు. ఫలితంగా కొద్ది నెలల క్రితం ఈ వివాద స్థలం ఇంటి నెంబర్ ఆధారంగా సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. అది కూడా సుమారు అర ఎకరం వరకు ఉండటం ఇక్కడ చర్చనీయమైంది. సదరు ఇంటి నెంబరుకు చెందిన స్థలం డాక్యుమెంట్ లో ఉన్న భూమి ఎంత?, ఆ ఇంటి నెంబర్ పై రిజిస్ట్రేషన్ జరిగిన భూమి ఎంత?, డాక్యుమెంట్లు ఎన్ని? ఒక ఇంటి నెంబర్ పై ఇంత భూమి రిజిస్ట్రేషన్ చేయవచ్చా? అనేది స్థానికంగా ఇపుడు హాట్ టాపిక్ అయింది.

తెరపడనున్న ఉత్కంఠ

- **124 టేబుళ్లు.. 127 రౌండ్లు..**
- **ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం**
- **ఒక రౌండ్ కు 10 నుంచి 15 నిమిషాలు**
- **మొదట పోస్టల్, హోం ఓటింగ్ బ్యాలెట్ల లెక్కింపు**
- **అభ్యర్థుల్లో ఎవరి ధీమా వారిదే**

అక్షర దర్బార్,వరంగల్ ప్రతినిధి:
20 రోజుల ఉత్కంఠకు కొద్ది గంటల్లో తెర పడనుంది. రాష్ట్రంలోని 17 లోకసభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు మంగళవారం ఆయా ప్రాంతాల్లో జరగనుంది. వరంగల్ లోకసభ ఓట్ల లెక్కింపు ఎనుమాముల మార్కెట్ యార్డ్ లో మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభించనున్నారు. వరంగల్ లోకసభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 17 రౌండ్లు ఉండడంతో లెక్కింపు ప్రక్రియ మొదట పూర్తికానుంది. మిగతా ఆరు నియోజకవర్గాల్లో 18 రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించనున్నారు. తుని ఫలితం తేలేది మాత్రం లోకసభ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో లెక్కింపు పూర్తయ్యాకనే వెల్లడిస్తారు.

ఒక్కో నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రాల్లోని టేబుల్ల వద్ద అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ సూపర్వైజర్, సహాయ సూపర్వైజర్, మైక్రో అబ్జర్వర్ ఓట్ల లెక్కింపు చేపడతారు. పోలింగ్ కేంద్రాల వారిగా కంట్రోల్ యూనిట్లు తీసుకువచ్చి ఫలితం బటన్ నొక్కి అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్లు నమోదు చేస్తారు. లెక్కింపు పూర్తయ్యాక అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్లను సంబంధిత ఏ ఆర్ ఓ కు తెలియజేస్తారు. వారు 17 ఏ ఫారం ద్వారా పోలైన ఓట్ల వివరాలను పరిశీలించి ఎన్నికల సంఘం పోర్టల్ లో నమోదు చేస్తారు అనంతరం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో లెక్కించిన ఓట్లను కలిపి మొత్తం లోకసభ స్థానం పరిధిలో ఓట్లుగా పేర్కొంటూ రౌండ్ వారిగా ఆదిక్యాన్ని రిటర్నింగ్ అధికారి వెల్లడిస్తారు.

అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి టేబుల్ల సంఖ్యను.. ఓటర్ల సంఖ్య.. బరిలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య ఆధారంగా రౌండ్లను నిర్ణయించారు. మొత్తం 124 టేబుల్ల పై 127 రౌండ్లలో ఓట్లను లెక్కించనున్నారు. ఒక్కో రౌండ్ కు 10 నుంచి 15 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పూర్తయ్యాకే రౌండ్ల వారీగా ఓట్లను క్రోడీకరించి వివరాలను వెల్లడిస్తారు.

పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ సర్వీస్ ఓట్లను తొలుత ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లోని గోదాం సంఖ్య 18సీ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 14 టేబుల్ల పై రెండు రౌండ్లలో లెక్కించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 12,521, హోమ్ ఓటింగ్ ద్వారా 1718 ఓట్లు పోలయ్యాయి. 540 సర్వీస్ ఓట్లు పడ్డాయి. లెక్కింపు ప్రారంభం రోజు ఉదయం 8 గంటల లోపు అందించిన వాటిని మాత్రమే అర్హత కలిగినవిగా గుర్తించనునట్లు అధికారులు స్పష్టం చేశారు.

7 సెగ్మెంట్ల లో లెక్కించాల్సిన ఓట్లు, టేబుల్స్ వివరాలు

స్టేషన్ ఘనపూర్: 290 పోలింగ్ కేంద్రాలు 2,00,158 నమోదైన ఓట్లు 17 టేబుల్ 18 రెండల్లో లెక్కించనున్న అధికారులు
పాలకుర్తి: 294 పోలింగ్ కేంద్రాలు 1,82,515 నమోదైన ఓట్లు 17 టేబుల్లో 18 రౌండ్లో లెక్కించనున్న అధికారులు
పరకాల: 239 పోలింగ్ కేంద్రలు 1,70,916 నమోదైన ఓట్లు 14 టేబుల్లో 18 రౌండ్లో లెక్కించనున్న అధికారులు
వరంగల్ పశ్చిమ: 244 పోలింగ్ కేంద్రలు 1,49,320 నమోదైన ఓట్లు 14 టేబుల్లో 18 రౌండ్లో లెక్కింపు
వరంగల్ తూర్పు: 230 పోలింగ్ కేంద్రాలు 1,68,234 నమోదైన ఓట్లు 14 టేబుల్స్ 17 రౌండ్లలో లెక్కింపు
వర్ధన్నపేట: 278 పోలింగ్ కేంద్రలు 1,97,763 నమోదైన ఓట్లు 16 టేబుల్లో 18 రౌండ్లో లెక్కించనున్న అధికారులు
భూపాలపల్లి: 317 పోలింగ్ కేంద్రలు 1,87,395 నమోదైన ఓట్లు 18 టేబుల్లో 18 రౌండ్లో లెక్కించనున్న అధికారులు

కౌంటింగ్ ప్రక్రియ

ఎన్నికల నిర్వహణ నిబంధనలు 1961లోని రోల్ 54ఏ ప్రకారం ముందుగా పోస్టల్ బ్యాలెట్స్ లెక్కిస్తారు. రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద ఈ ప్రక్రియ మొదలుపెడతారు.

- పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమైన అరగంట తరువాత ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది.
- పోస్టల్ బ్యాలెట్ పేపర్లు ఆ నియోజకవర్గంలో లేకుంటే నిర్దేశించిన టైం ప్రకారం ఈవీఎం లలోని ఓట్లు లెక్కింపు చేపడతారు.
- కౌటింగుకు ఫారం 17సీ తో పాటు ఈవీఎం లలోని కంట్రోల్ యూనిట్(సీయూ) మాత్రమే అవసరం.
- సీయూ ల నుంచి ఫలితాలను నిర్దేశించే ముందు.. పేపర్ సీల్ చెదిరిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అనంతరం మొత్తం పోలైన ఓట్లను.. ఫారం 17సీ లో పేర్కొన్న సంఖ్యతో సరిపోవాలి.
- లెక్కింపు తర్వాత ఆ ఫలితాన్ని తొలుత కౌంటింగ్ సూపర్ వైజర్, మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ ఏజెంట్లకు చూపించాలి.
- ప్రతి కంట్రోల్ యూనిట్ లో అభ్యర్థి వారిగా వచ్చిన ఫలితాన్ని ఫారం 17సీ లోని పార్ట్ – 2లో నమోదు చేయాలి.
- కంట్రోల్ యూనిట్ లోని డిస్ ప్లే ప్యానల్ పై ఫలితం కనిపించకుంటే.. అన్ని సీయుల లెక్కింపు పూర్తయిన తర్వాత ఆయా వివి ప్యాట్ లలోని స్లిప్పులను లెక్కించాలి.
- ప్రతి పోలింగ్ స్టేషన్ కు చెందిన ఫారం17సీ ని.. తుది ఫలితాన్ని కంపైల్ చేస్తున్న అధికారికి పంపించాలి. అయినవాటిని ఫారం 20 లో పొందుపరుస్తారు.
- కంట్రోల్ యూనిట్లలో ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాతే వీవీ ప్యాట్ స్లిప్పుల కౌంటింగ్ ప్రారంభిస్తారు.
- లోకసభ నియోజకవర్గ పరిధిలోని ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఐదు పోలింగ్ స్టేషనులను ర్యాండంగా ఎంపిక చేసుకొని.. వాటిలోని ఒక్కో వీవీ ప్యాట్ లోని స్లిప్పులను లెక్కించాల్సి ఉంటుంది.
- తిరస్కరణకు గురైన పోస్టల్ బ్యాలెట్ల సంఖ్య కంటే గెలుపు మార్జిన్ తక్కువగా ఉన్నట్లయితే.. అటువంటి సమయంలో రిజెక్ట్ అయిన పోస్టల్ బ్యాలెట్లను మరోసారి పునః పరిశీలించాలి. ఆ తర్వాతే తుది ఫలితం వెల్లడించాలి.
- ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు వచ్చినట్లయితే డ్రా తీసి ఫలితం ప్రకటిస్తారు.

పోటాపోటీ నియోజకవర్గాలపై

స్పెషల్ ఫోకస్

కౌంటింగుపై కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

అక్షర దర్బార్, హైదరాబాద్: లోక్ సభ ఎన్నికలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. అసలైన ప్రక్రియ ఓట్ల లెక్కింపు మంగళవారం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నాయకులతో సమావేశమయ్యారు. ఓట్ల లెక్కింపులో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయంలో సలహాలు, సూచనలు ఇచ్చారు. ఏజెంట్గా వెళ్తున్న ప్రతి ఒక్కరి దగ్గర తప్పనిసరిగా 17 సీ లిస్ట్(ఓటర్ల లిస్ట్) ఉండాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు వేళ పాటించాల్సిన సూచనలపై కాంగ్రెస్ నాయకత్వం పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేసింది. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ఎంపీ అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు. మంగళవారం జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌లో పాటించాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా చర్చించారు. కౌంటింగ్ ఏజెంట్ల అప్రమత్తతపై దిశానిర్దేశం చేశారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఏజెంట్‌లు అధికారులతో వ్యవహరించాల్సిన తీరును నేతలకు వివరించారు. హైదరాబాద్లో ఎంపీ అభ్యర్థులతో ముఖ్యమంత్రి జూమ్ మీటింగ్లో పాల్గొన్నారు. ఎన్నికల లెక్కింపు సమయంలో అభ్యర్థులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పోటా పోటీగా ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎం కౌంటింగ్ జరుగుతుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్న వారిని మాత్రమే ఏజెంట్గా పంపించాలని చెప్పారు. సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చూసుకోవాలని అన్నారు. ప్రతి రౌండ్లో కౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రతి అభ్యర్థి ఈ అంశాలపై అవగాహనతో ఉండాలన్నారు. ఇప్పటికే ఓట్ల లెక్కింపు కోసం ఈసీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. దీంతో పాటు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ జరుగుతోంది. లోక్‌సభతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు కూడా జరుగుతుందని వివరించారు.

అమరవీరుల త్యాగాలు

మరువలేనివి

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- అవతరణ వేడుకల్లో భాగంగా ఉద్యమకారులను సన్మానించిన ఎమ్మెల్యే

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ హంటర్ రోడ్ లోని ఢీ కన్వెన్షన్ హాల్ నందు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సన్మాన సభకు మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు బంద్రు శోభారాణి, టీపీసీసీ నాయకులు ముఖేష్ యాదవ్, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ రావు, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, ఎమ్మెల్యే గడ్డం వివేక్, వెంకటస్వామి, గండ్ర సత్యనారాయణ రావు, హనుమాండ్ల యశస్వినీ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాల వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల త్యాగాల ప్రతిఫలమే నేటి తెలంగాణ రాష్ట్రం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకారమే లక్ష్యంగా తొలి, మలి దశ ఉద్యమాల్లో ప్రాణార్పణ చేసిన అమరవీరులు తెలంగాణ ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్ , కాజీపేట దర్గా పీఠాధిపతి, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషా, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, అమరుడు శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ పాల్గొన్నారు.

పొక్లెయినర్ తో ఒడ్డును తవ్విస్తున్న గుత్తేదారు

నది ఒడ్డును

తవ్వేస్తున్నారు

- అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులు
- వరదలొస్తే ప్రమాదమని గ్రామస్తుల ఆందోళన
- చర్యలు తీసుకోవాలని వేడుకోలు

అక్షర దర్బార్, మహాదేవపూర్: ఇసుక క్వారీ గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని మద్దులపల్లి పలుగుల క్వారీలో నది ఒడ్డును తవ్వి నదిలో రోడ్లు వేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో వర్షాకాలం నది ఉప్పొంగితే గ్రామాల్లోకి వరద రావడం ఖాయమని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారులు దర్జాగా నది ఒడ్డుని తవ్వుతున్నా అధికారి పట్టించుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత టీఎస్ఎండీసీ తహసీల్దార్ చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో గుత్తేదారులు తమకు ఎదురే లేదన్నట్లు నది ఒడ్డును యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. నది ఉప్పొంగే సమయంలో నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా

కాళేశ్వరం రహదారి

- గుంతల మయంగా రహదారి
- గాలివానకు రోడ్డుపైనే విరగిపడిన చెట్లు
- మూలమలుపులతో పొంచి ఉన్న ప్రమాదం

చెట్లు విరిగిపడి ఇరుకుగా మారిన రహదారి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం రహదారి ప్రమాదకరంగా మారింది. ఆదివారం రాత్రి వచ్చిన గాలి దుమారానికి రోడ్డుపై వృక్షాలు విరిగి పడ్డాయి. ఈ ప్రాంతంలో ఇసుక క్వారీలు అధికంగా ఉండడంతో లారీలు భారీగా వస్తుంటాయి. అంతేకాకుండా పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానానికి అధికంగా యాత్రికులు వస్తుంటారు. దానికి తోడు మూలమలుపులు ఎక్కువగా ఉండటం డబుల్ రోడ్డు కాస్త ఇరుకుగా మారడంతో వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై కూలిన చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

తెలంగాణలోకి

రుతుపవనాలు

మూడు రోజుల పాటు వర్షాలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: భానుడి ప్రతాపంతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. ఈ మేరకు రాష్ట్రంలోని నాగర్ కర్నూల్, గద్వాల్, నల్గొండ మీదుగా నైరుతీ రుతుపవనాలు ప్రవేశించాయని పేర్కొంది. సాధారణంగా జూన్ రెండో వారంలో తెలంగాణకు రుతు పవనాలు ఎంటర్ కావాల్సి ఉండగా.. ఈ ఏడాది వారం రోజుల ముందే రుతు పవనాలు రాష్ట్రాన్ని పలుకరించాయి. ఈ ప్రభావంతో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మంగళవారం నుంచి వరుసగా 3 రోజుల పాటు దక్షిణ తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

పాలిసెట్ లో శ్రీవర్షిత ప్రతిభ

అక్షర దర్బార్, హనుమకొండ: పాలిసెట్ ఫలితాల్లో హనుమకొండకు చెందిన బండారి శ్రీవర్షిత ప్రతిభ చూపి మెరుగైన ర్యాంకును సాధించింది. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పాలిసెట్ ఫలితాల్లో శ్రీ వర్షిత రాష్ట్రస్థాయిలో 61వ ర్యాంకును సాధించింది. బండారి రాంబాబు స్వప్నల కూతురైన శ్రీ వర్షిత నగరంలోని ప్రశాంత్ నగర్ తేజస్వి పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసింది. 10 ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన శ్రీవర్షిత పాలిసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మెరుగైన ర్యాంకును సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

మావోయిస్టులు అమర్చిన బాంబు పేలి వ్యక్తి మృతి

ములుగు జిల్లా కొంగాల అటవీ ప్రాంతంలో ఘటన

అక్షర దర్బార్,ములుగు : ములుగు జిల్లా వాజేడు మండలంలో పోలీసులను టార్గెట్ చేస్తూ కొంగాల అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ బాంబు పేలి ఒకరు చనిపోయిన ఘటన సోమవారం జరిగింది. జగన్నాథపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు (55), ఇల్లందుల రమేష్, ఇల్లందుల ఫకీర్, ఇల్లెందుల ఫాల్గుణ, అరికిల్ల లక్ష్మయ్య కట్టెల కోసం కొంగాల అటవీ ప్రాంతానికి వెళ్లారు. ఈ క్రమంలో గుట్ట పైకి వెళ్తుండగా దారిలో అమర్చిన ప్రెజర్ బాంబు పేలింది. ఈ ప్రమాదంలో ఇల్లందుల ఏసు అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా నలుగురికి ఎలాంటి గాయాలు కాలేదు. కొంగాల గుట్టపై బాంబు పేలడంతో చుట్టుపక్కల గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. విషయం తెలుసుకున్న వెంకటాపురం సీఐ కుమార్, వాజేడు, వెంకటాపురం ఎస్సైలు వెంకటేశ్వరరావు, తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేశారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కేసముద్రంలో మట్టి దొంగలు..

కేసముద్రం సమీపంలో జేసీబీతో మట్టి తరలిస్తున్న అక్రమార్కులు

- కాసులు కురిపిస్తున్న మట్టి దందా..
- సహకరిస్తున్న అధికార పార్టీ నాయకులు
- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం
- అరకొర పర్మిషన్లతో అడ్డగోలు తవ్వకాలు
- రాత్రి, పగలు యథేచ్ఛగా మట్టి తరలింపు
- చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండల కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో మట్టి దొంగలు చెలరేగుతున్నారు. వారి మట్టి దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. మండల వ్యాప్తంగా అక్రమ మట్టి దందా జోరుగా సాగుతున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల వ్యాప్తంగా ఇంటి నిర్మాణాలకు, వెంచర్లకు, రోడ్ల నిర్మాణానికి, ఇటుకల తయారీలకు మట్టి కీలకంగా మారింది. దీంతో నిత్యావసర వస్తువుల జాబితాలో మట్టి ఒకటిగా చేరిపోయిందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో మట్టి డిమాండుకు తగ్గట్టుగా అందుబాటులో లేకపోవడంతో ఇదే అదనుగా భావిస్తున్న కొందరు బడాబాబులు మండల వ్యాప్తంగా అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తూ జేబులు నిప్పుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, కొన్నిచోట్ల అరకొర అనుమతులు తీసుకుని ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వుతూ డబ్బులు దండుకుంటున్నారు. నిబంధనల ప్రకారం రైతులు పొలాల్లో మట్టిని తరలించేందుకు ముందస్తుగా తహసీల్దార్ ఎల్వోసీ ఇస్తేనే దానిని బట్టి మైనింగ్ అధికారులు తాత్కాలిక అనుమతులు ఇవ్వాలి. ఒకవేళ చెరువులు, కుంటల్లో మట్టి తవ్వకాలు జరపాలంటే ఇరిగేషన్ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాల్సిందే, కానీ కొంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతో బడాబాబులు తమ సొంత గ్రామాల్లోని రైతులకు మట్టి తరలిస్తున్నామని చెబుతూ వ్యాపారం చేయడం, మరికొన్ని గ్రామాల్లో నేరుగా యువకులు ట్రాక్టర్ ఓనర్లు ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా చెరువులు, కుంటల నుండి సైతం అక్రమ మట్టిని తరలిస్తూ అక్రమ దందాకు పాల్పడుతున్నారు. ఒక పక్క అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ మండలంలో మాత్రం మట్టి అక్రమ దందా చేసేవారు కొత్తదారులు ఎంచుకుంటున్నారని వినికిడి. అక్రమ మట్టి దందాలో రెవెన్యూ అధికారులకు వాటాలు వెలుతున్నాయనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఇప్పటికైనా మండలంలో అక్రమ మట్టి తరలింపును అడ్డుకుని నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు చుక్కెదురు

మరో నెల రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్

ఉత్తర్వులు జారీ చేసిన రౌస్ అవెన్యూ కోర్టు

అక్షర దర్బార్, ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురైంది. ఢిల్లీ మద్యం విధానం, మనీలాండరింగ్ కేసులో కవిత జ్యుడిషియల్ రిమాండ్ ను మరో నెల రోజుల పాటు పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవిత మార్చి 26 నుంచి తీహార్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. కవితపై ఈడీ, సీబీఐ దాఖలు చేసిన రెండు కేసుల్లో జ్యుడిషియల్ కస్టడీ సోమవారం ముగియడంతో అధికారులు ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఉదయం 10 గంటలకు విచారణ చేపట్టిన కోర్టు.. కవిత జ్యుడిషియల్ రిమాండ్ ను జూలై 3 వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఢిల్లీ మద్యం విధానంలో కవిత పాత్ర పై ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకున్న ట్రయల్ కోర్టు.. తీహార్ జైలులో ఉన్న కవిత, చరణ్ ప్రీత్ లకు ప్రొడక్షన్ వారెంట్, మిగిలిన ఇద్దరు నిందితులను కోర్టు ముందు హాజరుకావలంటూ సమన్లు జారీ చేసింది. చార్జిషీట్ పరిగణనలోకి తీసుకున్న తర్వాత తొలిసారి కవిత ట్రయల్ కోర్టు ముందు హాజరయ్యారు. ఈ కేసులో జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది.

పారదర్శకంగా లోకసభ ఎన్నికల నిర్వహణ

రికార్డ్ స్థాయిలో ఓటింగ్

మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం

అక్షర దర్బార్, ఢిల్లీ: పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించినట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ తెలిపారు. మరికొద్ది గంటల్లో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసిందన్నారు. ఎన్నికల ముగింపుపై పోల్ ప్యానెల్ సమావేశం ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ సమావేశంలో కౌంటింగ్ ఏర్పాట్లపై ఈసీ మాట్లాడారు. గతంలో ప్రతి దశ పోలింగ్ ముగిసిన తర్వాత డిప్యూటీ ఎన్నికల కమిషనర్లు ప్రెస్ మీట్ నిర్వహించేవారు. కానీ ఈసారి సంప్రదాయానికి భిన్నంగా పోలింగ్ ప్రక్రియ మొత్తం ముగిసిన తర్వాత, కౌంటింగ్‌కు ముందు రోజు భారత ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించింది. మొత్తం ఏడు దశల్లో నిర్వహించిన లోకసభ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో దేశవ్యాప్తంగా 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని వివరించారు.

బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఆచార, సంప్రదాయాలకు ప్రతీక దేవాలయాలు

మంగళవారిపేటలో బోనమెత్తిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, ఖానాపురం : ఆచార, సంప్రదాయాలకు ప్రతీక దేవాలయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠమహేశ్వర స్వామి బోనాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై కంఠమమహేశ్వర స్వామికి బోనం చెల్లించి మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గౌడ కులస్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్, చెన్నారావుపేట: చెన్నారావుపేట మండలం పాపాయిపేట గ్రామానికి చెందిన మేడి రజిత-రమేష్ దంపతులు కూతుర్లు సహస్ర-శతజ్ఞ నూతన వస్త్ర, ఫల, పుష్పాలంకరణ వేడుకకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఉద్యోగుల బదిలీలు చేపట్టాలి

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: ఒకే చోట 3 సంవత్సరాలుగా పనిచేస్తున్న అన్ని క్యాడర్ల నాన్ గెజిటెడ్ ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ పేర్కొంది. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్ - గెజిటెడ్ అసోసియేషన్ ఉద్యోగుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మిస్ట్రేషన్) దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కొండమల్ల రవి, ప్రధాన కార్యదర్శి పట్టల విజయ్ బాబు మాట్లాడుతూ పెండింగ్ డీ ఏ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు.

మరమ్మత్ పనులు చేపడుతున్న సిబ్బంది

కొనసాగుతున్న మేడిగడ్డ పనులు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మేడిగడ్డ ప్రాజెక్టు మరమ్మతు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. బ్యారేజీలో కుంగిన 7వ బ్లాక్ లోని 12, 13 పిల్లర్ల మధ్య గ్రౌండ్ టెస్ట్ కోసం ఫీడ్లను దించి మట్టిని ల్యాబ్ కు పంపించనున్నారు. 15, 16వ పిల్లర్ల మధ్య డౌన్ స్ట్రీమ్ లో షీట్ పైల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. 18వ పిల్లర్ వద్ద కెమికల్ గ్రౌంటింగ్ పనులు ప్రారంభించారు. కుంగిన పిల్లర్ల మధ్య భూమిలో ఏర్పడిన గ్యాప్ లను ఫిల్ చేయడానికి ఇ గ్రీటింగ్ పనులు ప్రారంభమయ్యాయి. పిల్లర్ల గేట్లను తొలగించే పనులు సైతం కొనసాగుతున్నాయి. వర్షాలు పడి నదిలో వరద కొనసాగితే పనులు చేయడం ఇబ్బందికరంగా మారుతుందని ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగాన్ని పెంచారు.

అ'పూర్వ' సమ్మేళనం

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలం తిమ్మంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2006-07 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. ప్రధానోపాధ్యాయుడు స్వామి, పూర్వ గురువులు అశోక్, రవీందర్, సారంగపాణి, శ్రీరాం, సతీష్, భాస్కర్ ను పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు మోడెం సాగర్, కత్తి రఘు, సతీష్, తిరుపతి, అశోక్, నరేష్, భిక్షపతి, నాగేంద్రబాబు,వినోద్, విష్ణు, ప్రసాద్, మనోజ్, మహేందర్, అజయ్, ప్రశాంత్, నవీన్, రాజయ్య, ప్రియాంక, మానస, అరుణ, రాధిక, సుమలత, కిర్తన, శ్రీదేవి, కౌసల్య, అనూష, శ్రీలత, స్వప్నంజలి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు